తోబుట్టువులకు 'రక్షణ'కవచం

- ఘనంగా రక్షాబంధన్ వేడుకలు
- తోబుట్టువులతో సందడిగా మారిన ఇళ్లు

సాక్షి, నెట్‌వర్క్: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. అన్నచెల్లెలు, అక్కా తమ్ములకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. రాఖీలు కట్టించుకున్న అ న్నలు చెల్లెలు, అక్కలకు కానుకలు సమర్పించారు.

● గండేడ్ మండలంలో గండేడ్, కొంరెడ్డిపల్లి, పగిడ్యాల్, బల్సూర్‌గొండ, సల్కర్‌పేట్, పెద్దవార్వాల్, వెన్నాచేడ్, రుసుంపల్లి, చిన్నవార్వాల్ గ్రామాల్లో రాఖీ పండుగ ఘనంగా నిర్వహించారు. వెన్నాచేడ్‌లో ఆంజనేయస్వామి ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు.

● నవాబుపేట మండలంలో అమ్మనాన్నల కంటే ఎక్కువగా ఆరాధించే చెల్లెలు కట్టె రాఖీ కోసం ఎదురు చూస్తు రాఖీ వేడుకలు చేసుకున్నారు.

● జడ్చర్ల పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. సరస్వతి శిశుమందిరం, అనురాగిణి


రాయపల్లిలో రాఖీలు కడుతున్న చిన్నారులు

అరక్షిత, పద్మశాలిసంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ దేవాలయంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి, రమాసహిత సత్యనారాయణస్వామి ఆలయాల్లో సామూహిక వ్రతాలు చేశారు.

● అడ్డాకుల, మూసాపేట మండలాల్లో అక్కా, చెల్లెల్లు తమ సోదరులకు రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించారు. కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో రాఖీ వేడుకలు నిర్వహించారు.

● రాజాపూర్ మండల కేంద్రంతో పాటు పరిధిలోని


జడ్చర్లలో రాఖీ కడుతున్న చైర్‌పర్సన్ పుష్పలత

తిర్మలాపూర్, కుచ్చర్‌కల్, మల్లేపల్లి తదితర గ్రామాల్లో ఆడపడచులు తమ అన్నా, తమ్ముళ్లకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు.

● చిన్నచింతకుంట మండలంలోని చిన్నచింతకుంట, మద్దూర్, అప్పంపల్లి, లాల్‌కోట గ్రామాల్లో రాఖీలు కట్టి అనుబంధం చాటుకున్నారు.

● మిడ్జిల్ మండలంలో ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకొని రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీలు కట్టిన సోదరిమణులకు సోదరులు బట్టలు, కానుకలు అందజేశారు. కేజీబీవీలో సామూహిక రక్షా బంధన్ నిర్వహించారు.


మిడ్జిల్ కేజీబీవీలో రాఖీ అకారంలో విద్యార్థినీలు


మూసాపేట కస్తూర్బాలో..


మిడ్జిల్‌లోని కేజీబీవీలో..


సుప్రియ ప్రశాంతి, బాలాజీనగర్, మహబూబ్‌నగర్


జ్యోత్స్న, మిడ్జిల్


అర్వ వన్షిక, పాల్కొండ

'సెల్ఫీ విత్ రాఖీ'కి స్పందన

స్టేషన్ మహబూబ్‌నగర్: బంధాన్ని బలోపేతం చేస్తూ.. అనుబంధాల మాధుర్యాన్ని పెంచేలా 'సాక్షి' ఆధ్వర్యంలో చేపట్టిన 'సెల్ఫీ విత్ రాఖీ'కి అనూహ్య స్పందన లభించింది. సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టి సెల్ఫీ తీసుకుని సంబరపడ్డారు.


చైత్రిక, మధురానగర్, మహబూబ్‌నగర్


అనన్య, పాల్కొండ, మహబూబ్‌నగర్


లలిత, మైత్రినగర్, మహబూబ్‌నగర్


బోయిని ప్రియాంక, వెన్నచేడ్


శ్రీలత, అయోధ్యనగర్


నైనా, బాదేపల్లి, జడ్చర్ల


శాంతాబాయి, బాలాజీనగర్, మహబూబ్‌నగర్


బి.పారిజాత, న్యూప్రేమ్‌నగర్, మహబూబ్‌నగర్


శృతి, చౌదర్‌పల్లి, మహబూబ్‌నగర్


జి.ప్రజ్ఞారెడ్డి, హౌసింగ్‌బోర్డు, రోడ్ నంబర్-3, జడ్చర్ల

క్లుప్తంగా

విద్యానిధికి రూ.25వేల విరాళం

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా సూపర్‌స్టార్ కృష్ణ-మహేష్‌బాబు అభిమానుల సంఘం సభ్యులు శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యానిధికి విరాళంగా రూ.25వేల చెక్కును శనివారం ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యానిధికి వచ్చే ప్రతిపైసా కూడా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న పేద పిల్లల విద్య కోసమే ఖర్చుచేస్తామని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో ఉంటున్న ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, విద్యావేత్తలు విరివిరిగా విద్యానిధికి విరాళాలు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అభిమాన సంఘం అధ్యక్షుడు రమేష్‌బాబు, మునీశ్వర్, మధు, ప్రవీణ్, శివరాం, వంశీకృష్ణ, కృష్ణ పాల్గొన్నారు.

భద్రకాళి ఆలయంలో ప్రత్యేక పూజలు



చిన్నచింతకుంట: మండలంలోని కురుమూర్తి గ్రామ సమీపంలో వెలసిన భద్రకాళి, వీరభద్రుని ఆలయంలో శనివారం రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆలయ సిబ్బంది ప్రత్యేక పూజలు చేశారు. తెల్లవారుజాము నుంచి స్వామి, అమ్మవార్లకు, శనీశ్వర విగ్రహానికి పంచామృతం, అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు నారాయణస్వామి, రాము, నరేందర్‌జీ పాల్గొన్నారు.

వైభవంగా సంతోషిమాత జయంతి

జడ్చర్ల టౌన్: సంతోషిమాత జయంతి పురస్కరించుకుని శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో సంతోషిమాత ఆలయంలో వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. ముందుగా అమ్మవారికి క్షీరాభిషేకం, విశేషాలంకరణ, మహిళలతో సామూహిక కుంకుమార్చన, ఉయ్యాల సేవ, పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం రక్షాబంధన్ పురస్కరించుకుని అన్నాచెల్లెళ్లు రాఖీలు కట్టుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్ ప్రశాంత్‌రెడ్డి, గుబ్బ సుజాత, శ్రీనివాసులు, విజయలక్ష్మి, గోనెల రాధాకృష్ణ, కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

నేడు బీజేపీ విస్తృత స్థాయి సమావేశం

జడ్చర్ల టౌన్: పట్టణంలోని ప్రేమ్‌రంగా గార్డెన్‌లో ఆదివారం మధ్యాహ్నం 12గంటలకు బీజేపీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తమయ్యేందుకు నిర్వహిస్తున్న సమావేశానికి ఎంపీ డీకే అరుణ, జిల్లా ఇన్‌చార్జి చింతల రాంచంద్రారెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యురాలు పద్మజారెడ్డి, స్థానిక సంస్థల ఎన్నికల ఇన్‌చార్జి పవన్‌కుమార్ రెడ్డిలు హాజరవుతారని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో మార్కండేయ జయంతి


మూసాపేటలో మార్కండేయ జయంతిలో పాల్గొన్న భక్తులు

అడ్డాకుల: మూసాపేట మండల కేంద్రంలోని భక్త మార్కండేయ ఆలయం వద్ద శనివారం పౌర్ణమిని పురస్కరించుకుని మార్కండేయ జయంతి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మార్కండేయ చిత్రపటాన్ని పల్లకీలో గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఊరేగించారు.అనంతరం ఆలయం వద్ద భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఉ సుకమూరి బాబు, నామాల సుభాష్ చంద్ర బోస్, మేకల జనార్దన్, నామాల మశ్చేందర్‌నాథ్, గడ్డం మహేందర్, కొంగరి శ్రీనివాసులు, వినీల్, బాలస్వామి ఉన్నారు.

మెట్టుగడ్డ: జిల్లా కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో పద్మశాలి కులస్తులు నిర్వహించిన నూలు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కిరణ్ కుమార్ రెడ్డి ప్ర త్యేక పూజలు నిర్వహించారు. పద్మశాలి సంఘం నాయకులు వినయ్‌కుమార్, బీజేవైం నాయకులు నవీన్. నాగరాజు. ఉదయ్, అజయ్ పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం


యువజన కాంగ్రెస్ దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

స్టేషన్ మహబూబ్‌నగర్: యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జెండాను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివంత్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ముడా చైర్మన్ లక్ష్మణ్‌యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనిత, మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. యువజన కాంగ్రెస్ విభాగాన్ని మరింతగా పటిష్టం చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రకుమార్‌గౌడ్, ఎస్‌పీ.వెంకటేశ్, సీజే బెనహర్, సిరాజ్‌ఖాద్రీ, అజ్మత్‌అలీ, సాయిబాబా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంధ్య, యువజన కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్య అభివృద్ధి ఫలాలు అందిపుచ్చుకోవాలి


విద్యార్థులతో జిల్లా జైలు సూపరింటెండెంట్ వెంకటేశ్

మెట్టుగడ్డ: సమాజంలో విద్యాభివృద్ధి వేగంగా చెందుతున్న దాని అభివృద్ధి ఫలాలు అందిపుచ్చుకొని పద్మశాలి విద్యార్థులు అన్ని రంగాలలో ప్రతిభ చాటాలని జిల్లా జైలు సూపరింటెండెంట్ అన్నారు. శనివారం రాఖీపౌర్ణమి పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మార్కండేయ దేవాలయంలో పట్టణ పద్మశాలి, టీపోపా ఆధ్వర్యంలో నిర్వహించిన పద్మశాలి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మశాలి విద్యార్థులు విద్యా రంగంలో ప్రతిభ కనబరచడమే కాకుండా అన్ని రంగాలలో పోటీ పడాలని దిశానిర్దేశం చేశారు. టీపో పా జిల్లా శాఖ ఆధ్వర్యంలో పది, ఇంటర్, ఎప్ సె ట్, నీట్‌లలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతి భా పురస్కారాలు అందజేశారు. వివిధ విభాగాలలో అత్యున్నత మార్కులు సాధించిన వారికి పద్మశాలి ప్రతిభా పురస్కారాలు అందజేయడం గొప్ప విషయమన్నారు. విద్యారంగంలో ప్రతిభ కనబరచిన పద్మశాలి విద్యార్థులకు ప్రతి సంవత్సరం పద్మ శాలి ప్రతిభా పురస్కారాలు అందజేస్తామని టీపో పా అధ్యక్షుడు భీంపల్లి శ్రీకాంత్ అన్నారు. కార్యక్రమంలో జిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షుడు అప్పం అనంతరాములు, కార్యదర్శులు సూర ప్రతాప్, దాసు వెంకటేష్, సత్యనారాయణ, బుచ్చన్న, టీపోపా నాయకులు బోగం నాగరాజు, పద్మనాభుడు, రేణుక, నీలి కిశోర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం


మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి

మిడ్జిల్: జడ్చర్ల నియోజకవర్గాన్ని విద్యాహబ్‌గా మార్చుతున్న జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి రుణపడి ఉంటామని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జ్యోతి, కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. 18 నెలల ప్రజాపాలనలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి జడ్చర్ల నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్, ట్రిపుల్‌ఐటీ, ఇప్పుడు నవోదయ స్కూలు తేవడం ఎంతో గర్వకారణమన్నారు. నవోదయ స్కూలు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ అరుణకు కృతజ్ఞతలు తెలిపారు. సమావే శంలో అల్వాల్‌రెడ్డి, గౌస్, వెంకటయ్య, సాయిలు, మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనునాయక్, భాస్కర్, ఉస్మాన్, పర్వతాలు, శంకర్, విజయ్, బంగారు పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

మహబూబ్‌నగర్ (వ్యవసాయం): జిల్లాలో కొత్త పట్టాదారు పాసు బుక్కులు పొంది ఇప్పటి వరకు రైతు బీమా చేసుకోని రైతులు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించినట్లు జిల్లా వ్యవసాయశాఖ అధికారి బి.వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 5వ తేదీ వరకు పట్టా పాస్ బుక్కు పొంది, 1966 ఆగస్టు 14 నుంచి 2007 ఆగస్టు 14వ తేదీ మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమాకు అర్హులని పేర్కొన్నారు. ఆధార్ కార్డులో 18 - 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులై ఉండాలని, ఈనెల 13వ తేదీలోపు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు ఫారంతో పాటు రైతు పట్టాదారు పాస్ బుక్కు లేదా తహసీల్దార్‌తో డిజిటల్ సంతకం అయిన డీఎస్ పేపర్, రైతు ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు జతపరచాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అడ్డాకుల: భూమి ఉన్న రైతులు తప్పకుండా రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మూసాపేట మండల వ్యవసాయాధికారి అనిల్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

మహమ్మదాబాద్: రైతుబీమా లేని రైతు చేయించుకోవాలని వ్యవసాయాధికారి నరేందర్ తెలిపారు.

గండేడ్: అర్హులైన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని గండేడ్ వ్యవసాయాధికారి నరేందర్ తెలిపారు.


రాజాపూర్: కొత్త పాసుబుక్కులు వచ్చిన రైతులు రైతుబీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి ప్రదీప్‌గౌడ్ పేర్కొన్నారు.

అథ్లెటిక్స్‌లో జిల్లా క్రీడాకారుడికి పతకం



మహబూబ్‌నగర్ క్రీడలు: జనగామలో ఈనెల 7న జరిగిన రాష్ట్ర స్థాయి అంతర్‌జిల్లాల జావెలిన్ డే సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లాలోని జడ్చర్ల ప ట్టణానికి చెందిన ఎం.రిథిన్ మెరుగైన ప్రతిభ చాటాడు. 8 ఏళ్లలోపు బాలుర విభాగంలో జిల్లా క్రీడాకారుడు 60 మీటర్ల పరుగును 9.90 సెకన్లలో పూర్తి చేసి రజత పతకం సాధించాడు. శనివారం జిల్లా కేంద్రంలో రిథిన్‌ను జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.శరత్‌చంద్ర, ఉపాధ్యక్షుడు రాజేంద్రకుమార్ శాలువాతో సత్కరించి ప్రోత్సాహకంగా రూ.1000 నగదు అందజేశారు.

సంతను తలపించిన భూత్పూర్ చౌరస్తా



భూత్పూర్: రాఖీ పండుగ సందర్భంగా శనివారం భూత్పూర్ చౌరస్తా సంతను తలపించింది. ప్రతి ఆదివారం భూత్పూర్ చౌరస్తాలో కూ రగాయల సంత మాదిరిగా, రాఖీ పండుగ రో జు మహిళలు భూత్పూర్ చౌరస్తాలో మహిళలు రాఖీలు కొనుగోలు చేసి వివిధ ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. బస్టాప్‌ల వద్ద మహిళలు పె ద్ద ఎత్తున బస్సుల కోసం నిరీక్షించారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం


ఎమ్మెల్యే, సీఎం చిత్రపటాలకు క్షీరాభిషేకం చేసిన నాయకులు

జడ్చర్ల టౌన్: నియోజకవర్గంలోని పెద్దాయపల్లిలో నవోదయ స్కూల్ ఏర్పాటుపై శనివారం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చైర్‌పర్సన్ కోనేటి పుష్పలత మాట్లాడారు. జడ్చర్ల నియోజకవర్గం విద్యాహబ్‌గా మారుతుందన్నారు. రూ.150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్, మహబూబ్‌నగర్-జడ్చర్ల మధ్యలో ట్రిపుల్ ఐటీ కళాశాల మంజూరు కావటమే విద్యారంగం అభివృద్ధికి నిదర్శనమన్నారు. ఎంపీ డీకే అరుణ సహకారంతో జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయడం మరింత విద్యాప్రగతికి కారణమన్నారు. ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యావ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గౌస్ రబ్బాని, బుక్క వెంకటేశం, నిత్యానందం, సుంకసారి రమేష్, కుమ్మరి రాజు, గుండు ఉమాదేవి, తుంగ రఘు, చాగంటి రఘు, అనుప కృష్ణయ్య, ఎర్ర ఆనంద్‌లు పాల్గొన్నారు.

నీట మునిగిన పంట పొలాలు


కొత్తమొల్గర గుండోని చెరువు నీటిని పరిశీలిస్తున్న ఎస్‌ఐ చంద్రశేఖర్

భూత్పూర్: రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కాలువలు పారుతుండగా, వరి పంట నీట మునిగింది. మండలంలోని కొత్త మొల్గరలోని గుండోని చెరువు, ఎరుక చెరువు నిండి అలుగు పారి పాతమొల్గర చెరువుకు కాల్వల ద్వారా వెళ్తున్నాయి. కప్పెట గ్రామ చెరువులకు భారీగా వర్షం నీరు వచ్చి చేరడంతో చెరువు కింద పంట పొలాలు నీట మునిగాయి. భారీ వర్షాల కారణంగా చేపల వేటకు వెళ్లరాదని, అలుగు పారుతున్న చోట చేపల కోసం వలలు వేయరాదని ఎస్‌ఐ. చంద్రశేఖర్ తెలిపారు. పాడుబడిన ఇళ్లలో నివాసం ఉండరాదని, వేరే చోట ఆశ్రయం పొందాలని, పోలీసులను సంప్రదించాలని ఎస్‌ఐ తెలిపారు.

నిర్మాణలోపం.. ప్రజలకు శాపం


దోకూర్ అండర్‌బ్రిడ్జిలో రాకపోకలకు ఇబ్బందులు

దేవరకద్ర రూరల్: రైల్వేలైన్ల కారణంగా రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో రూ.కోట్లు వెచ్చించి ఆయా గ్రామాల పరిధిలో రైల్వే అండర్ బ్రిడ్జిలను నిర్మించారు. వాటి నిర్మాణ లోపం వల్ల వర్షాకాలంలో నీటినిల్వ కారణంగా రాకపోకలు కొనసాగించేందుకు వీలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. డోకూర్ గ్రామంలో ఇటీవల నిర్మించిన అండర్ బ్రిడ్జి దగ్గర నీరు వెళ్లేందుకు ప్రత్యామ్నాయం చూపకపోవడంతో శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి పెద్ద ఎత్తున నీరు నిలిచింది. దీనివల్ల డోకూర్‌తో పాటు ఇతర గ్రామాలు జీన్గురాల, నందిపేట ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సమస్యపై అవగాహన ఉన్నా, అధికారులు లోపం సరిచేసి నూతన అండర్ బ్రిడ్జిలు నిర్మించకుండా అదే రీతిలో నిర్మించడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

నేడు దేవరకద్రకు ఎంపీ రాక

దేవరకద్ర రూరల్: పాలమూరు ఎంపీ డీకే అరుణ ఆదివారం దేవరకద్రకు రానున్నారని నియోజకవర్గ ఇన్‌చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకద్ర నుంచి వెంకటాయపల్లికి వచ్చే మార్గంలో కందూరు రఘుపతిసాగర్ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నిర్మించిన రంగనాయకస్వామి ముఖద్వారం (కమాన్) ప్రారంభోత్సవం ఎంపీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం వెంకటాయపల్లిలోని రంగనాయకుల స్వామిని ఎంపీ దర్శించుకుంటారని అయన పేర్కొన్నారు.

బీజేపీ మండల కార్యవర్గం

మిడ్జిల్: బీజేపీ నూతన మండల కార్యవర్గాన్ని శనివారం బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తెలిపారు. ప్రధాన కార్యదర్శులుగా వాసుదేవ్, శేఖర్, నరేష్, కార్యదర్శులుగా భీమయ్య, రామకృష్ణ, దేవేందర్, విష్ణునాయక్, కోశాధికారిగా భీమయ్య, కార్యవర్గ సభ్యులుగా దొడ్ల లాలు, శేఖర్, రామకృష్ణ, చందన, గణేష్, చందునాయక్, నాగేష్‌లను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తిరుపతి, వెంకటయ్య, భీరయ్య, అంజి, బుచ్చయ్య పాల్గొన్నారు

'పెన్షనర్ల మహాధర్నాను జయప్రదం చేయాలి'

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: అపరిష్కృత సమస్యల సాధన కోసం ఈనెల 11న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టే పెన్షనర్ల మహాధర్నాను జయప్రదం చేయాలని ఎస్‌జీపీఏటీ జిల్లా అధ్యక్షుడు వ్యాసుల పరమేశ్వర్, ప్రధాన కార్యదర్శి పి.వెంకటస్వామి ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. సర్వీసులో ఉండగా ప్రభుత్వం వద్ద తాము దాచుకున్న సొమ్మును రిటైర్డ్ అయిన తర్వాత తిరిగి ఇవ్వడానికి మొండికేయడం తగదని పేర్కొన్నారు.

దరఖాస్తు చేసుకోండి

అడ్డాకుల: మూసాపేట కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో కాంట్రాక్టు పద్ధతిన పని చేయడానికి బోధనేతర సిబ్బంది కావాలని మూసాపేట మండల విద్యాధికారి రాజేశ్వర్‌రెడ్డి తెలిపారు. వంట మనిషి, స్వీపర్‌గా పని చేయడానికి మహిళా అభ్యర్థులు సుమారు 25 నుంచి 55 సంవత్సరాలలోపు వయస్సున్న వారు అర్హులని చెప్పారు. పదో తరగతి విద్యార్హత ఉండి స్థానికత కలిగిన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈనెల 12వ తేదీ వరకు దరఖాస్తులను కస్తూర్బాలో అందజేయాలని కోరారు.